మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 25 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 8





## అమరావతిలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఏర్పాటుకు భూమి పూజ

➲ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన



మిగతా 2లో

**మడకశిర, సెప్టెంబర్ 24, మనంన్యూస్:** నవ్యంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఈవి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అస్పత్రి ఏర్పాటుకు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా భూమిపూజ నిర్వహించారు. కంటికి సంబందించిన ఎలాంటి చికిత్సలు అయినను

## మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబిక



**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** న్యూఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం తాజ్ మహల్ హోటల్ లో నిర్వహించిన 13వ యాన్యువల్ ఫోరం 2026లో పాల్గొనేందుకు ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు అనంతపురంపార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఢిల్లీలో ఘన స్వాగతం పలికాడు.అంబికతోపాటు ఆయన సహచర ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈశ్వరా సాధ్యమేనా!?

- ట్రావెల్స్ మాటున చొరబడి ఆ శాఖలో కుటుంబ సమేతంగా వక్ర పనులు
- కట్టర్ లాంటి కుమారులతో ఉన్నతాధికారులను బుట్టలోకి ప్రయత్నాలు?
- తలలు పట్టుకుంటున్న జిల్లావ్యాప్తంగా పలువురు సబ్ రిజిస్ట్రార్లు
- హై జాక్ లెవెల్‌లో సహకరిస్తున్న ఓ సూపరింటెండెంట్
- రేటు ఫిక్స్ చేసి మరీ అడ్డదిడ్డపు రిజిస్ట్రేషన్లకు ఊతం
- కలెక్టర్ బిజీ..జాయింట్ కలెక్టర్‌పైనే చర్యల భారమంతా
- స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఇదివో ట్రావెలర్ కర్ర పెత్తనం

**అనంతపురం, సెప్టెంబర్ 23 మనంన్యూస్:** తాను దూరా సందు లేదు మెడకు డోల. అసలు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఏం జరుగుతుంది. వినడానికి కాస్త ఇబ్బందికరంగా ఉన్నా ఇదే అక్షర సత్యం. ఓ ట్రావెలర్ సకుటుంబ సపరివారంగా పెత్తనం ఏ స్థాయిలో ఉందో చూస్తే ఈశ్వరా ఇది సాధ్యమేనా అనిపిస్తుంది. ట్రావెల్స్ మాటున శాఖలో చొరబడి, కుటుంబ సమేతంగా వక్ర పనులకు తెరలేపాడనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. తన కట్టర్ లాంటి కుమారులతో కలిసి ఉన్నతాధికారులకు డ్రైవర్లుగా కలరింగ్ వేసి బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని సమాచారం.దీంతో జిల్లావ్యాప్తంగా పలువురు సబ్ రిజిస్ట్రార్లు తలలు పట్టుకుంటున్నారు. ఓ సూపరింటెండెంట్ అయితే ఏకంగా హై జాక్ లెవెల్‌లో ఈ కుటుంబ దోపిడీకి సహకరిస్తున్నాడనే ప్రచారం జోరుగా సాగుతోంది.ప్రతి అడ్డదిడ్డపు రిజిస్ట్రేషన్‌కు రేటు ఫిక్స్ చేసి మరీ ఊతం




మిగతా 2లో

## సిఐఐ పార్టనర్షిప్ సుమ్మిట్ – 2026కు అన్ని విధాలా సన్నద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం సాయంత్రం ఇన్వెస్ట్మెంట్ పైప్ లైన్, పార్టనర్ షిప్ సమ్మిట్ - 2026 సన్నద్ధత, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లోజిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లాఎస్పీపి.జగదీష్,జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ ( ఏపీ ఈ డిబి ) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న సిఐఐ (కాన్ఫడరేషన్ ఇండియన్ ఇండస్ట్రీ ) పార్టనర్షిప్ సుమ్మిట్ - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని విధాలా

మిగతా 2లో

## చెత్త రాజకీయాలు మానుకోండి...

వైసీపీ నేతలకు ఎమ్మెల్యే కాలవ హెచ్చరిక

**రాయదుర్గం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** వైసీపీ నేతలు చెత్త రాజకీయాలు మానుకుని రాయదుర్గం అభివృద్ధిని చూడాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. రాయదుర్గం పట్టణంలోని డంపింగ్ యార్డులో జరుగుతున్న చెత్త శుద్ధీకరణ ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. దశాబ్దాలుగా పట్టణంలో పేరుకుపోయిన సుమారు లక్ష టన్నుల చెత్తను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శుద్ధి చేస్తోందన్నారు. ఇప్పటివరకు 87 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేశామని, మిగిలిన చెత్తను మరో మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో డంపింగ్ యార్డును పరిశుభ్రమైన ప్రదేశంగా తీర్చిదిద్ది, ఆహ్లాదకరమైన పార్కును అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు తీసుకొచ్చి రాయదుర్గం అభివృద్ధికి కృషి చేస్తుంటే, వైసీపీ నేత మెట్టు గోవిందరెడ్డి చెత్త అంశంపై రాద్ధాంతం చేస్తూ పట్టణ ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గడచిన రెండేళ్లలో చెత్త శుద్ధీకరణకు కూటమి ప్రభుత్వం చేసిన

మిగతా 2లో



## రూ.7.20 కోట్లతో పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి పనులు

పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



మిగతా 2లో

**పుట్టపర్తి, సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో రూ.7.20 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఆర్టీసీ డిపో సమీపంలో రూ.48 లక్షలతో నిర్మించిన గోకులం మినీ పార్కును ప్రారంభించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో సుమారు రూ.10 లక్షలతోఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఆహార పార్కును ప్రారంభించారు. పుట్టపర్తి సంత మార్కెట్ రోడ్డులో రూ.20లక్షలతో చేపట్టనున్న స్మశాన వాటిక ప్రహరీ, మురుగునీటి కాలువ నిర్మాణపనులకుభూమిపూజ చేశారు. కర్ణాటక నాగేపల్లి రోడ్డులో

## సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ - 2026కు అన్ని విధాలా సన్నద్ధం కావాలి

సన్నద్ధం కావాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. పార్టనర్షిప్ సమ్మిట్ - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, జేఎన్టీయూ అతిథి గృహంలో, ఇతర అన్ని చోట్లా పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. కార్యక్రమానికి వచ్చే డెలిగేట్ల కోసం ఏర్పాట్లు చేపట్టాలని, భోజన ఏర్పాట్లు, పోలీస్ సెక్యూరిటీ, షామియానాలు, జర్మన్ హ్యాంగర్స్ లో ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు, తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లాలో ఎంఎస్ఎంఈలను గుర్తించడం చేయాలని, ఆయా మేజర్ కంపెనీలకు అవగాహన కల్పించాలన్నారు. రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అవసరమైన ప్రొసీడింగ్స్ అన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. రతన్ టాటాఇన్నోవేషన్ హబ్లో పైలాన్ ఆవిష్కరణ కోసం ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పార్టనర్ షిప్ సమ్మిట్ కోసం సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, ఏపీఐఏసీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అధికారులు, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారిధనుంజయ్,ఆయాశాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అమరావతిలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఏర్పాటుకు భూమి పూజ

ప్రత్యేక శ్రద్ధతో ప్రజలకు మెరుగైన శాస్త్ర చికిత్సలు అందిస్తూ పేరు ప్రతిష్టలను సంపాదించుకున్న విషయం తెల్సిందే. రాయలసీమలో వైఎస్ఆర్ కడపతో పాటు, శ్రీ సత్యసాయి జిల్లా నీలకంఠా పురంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కంటి అస్పత్రి ప్రారంభించిన అనతి కాలంలోనే రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న విషయం తెల్సిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజధాని హైదరాబాద్ లో ప్రారంభమైన ఎల్ వి ప్రసాద్ కంటి అస్పత్రి నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు మెరుగైన కంటి ఆపరేషన్లు చేస్తూ అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు అందుకుంటున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో అమరావతిలో అస్పత్రి ఏర్పాటుకు సీఎంచంద్రబాబు చేతులుమీదుగా శంకుస్థాపన చేయడం విశేషం.



## మంత్రి నారా లోకేష్కు ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబిక

**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** న్యూఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం తాజ్ మహల్ హోటల్ లో నిర్వహించిన 13వ యాన్యువల్ ఫోరం 2026లో పాల్గొ నేందుకు ఢిల్లీ పర్య టనకు విచ్చేసిన రాష్ట్రవిద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు అనంతపురం పార్లమెంటుసభ్యులు అంబికాలక్ష్మీనారాయణ ఢిల్లీలో ఘనస్వాగతం పలికాడు. అంబికతోపాటు ఆయన సహచర ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఈశ్వరా సాధ్యమేనా!?

ఇస్తున్నారని తెలుస్తోంది.

**8-10 నెలలకు పైగా వాహనాలకు అద్దె రాలేదంటూ?**

ఎక్కడైనా ఏ శాఖలో నైనా కారు అద్దెకు పెడితే మూడు నాలుగు నెలల వరకు అద్దెకోసం వేచి ఉండడం సహజం అయితే మన రిజిస్ట్రేషన్ అండ్ ఆడిటింగ్ శాఖలో మాత్రం ఏకంగా ఎనిమిది నెలలుగా వాహనాలకు అద్దె రావడం లేదంటూ బాహాటంగా ఈ ట్రావెలర్ ప్రచారం చేసుకుంటూ పలువురు సబ్ రిజిస్ట్రర్ల వద్ద కొన్ని చేయకూడని పనులు చేయిస్తున్నాడని తెలిసింది. ఆ ఉన్నత అధికారులకు అద్దె కార్లు తిప్పడం కష్టంగా ఉందనీ, అద్దె కారులు నడవాలంటే ఈ రిజిస్ట్రేషన్లు చేయండి కాదు కాదు చేసి తీరాల్సిందే . మీకు ఇబ్బంది అయితే చెప్పండి ఆ ఉన్నతాధికారితోనే మీకు ఫోన్ చేయిస్తా అంటూ కొన్ని రిజిస్ట్రేషన్లు జిల్లాలోని తాడిపత్రి, ఉరవకొండ, గుత్తి, చెన్నె కొత్తపల్లి, శింగనమల, అనంతపురం అర్బన్, అత్యధికంగా అనంతపురం రూరల్, ఇటీవల ఓ ఇద్దరు సబ్ రిజిస్టర్లు కూడా ఆ రిజిస్ట్రేషన్లు చేసి సస్పెండ్ కావడంలో ఇతని వక్రాలోచనే కారణమనే ప్రచారం జరుగుతుంది. అయితే ఈ విషయం సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయం లోపల, వెలుపల ప్రచారం జోరందుకున్న అటువైపు దృష్టి పెట్టి చర్యలు తీసుకునే వారే కనిపించడం లేదట. పలు ప్రభుత్వ కార్యక్రమాలతో ప్రజా సమస్యలపై జిల్లా కలెక్టర్ బిజీగా ఉండటంతో ఇప్పుడు జాయింట్ కలెక్టర్ పైనే చర్యల భారమంతా పడిందని బాధితులు ఎదురుచూస్తున్నారు.

**సిబ్బంది మధ్య తగాదాలు సృష్టించి...**వాహనాలు వారివే డ్రైవర్లు వారే కావడంతో పై అధికారులకు ఆ శాఖలో పనిచేసే సిబ్బందిపై లేనిపోని అవినీతి ఉప్పందిస్తూ వారి పనులకు అడ్డొచ్చే సిబ్బంది, సిబ్బందికి మధ్య కొత్త కొత్త తగాదాలు సృష్టిస్తూ వారి వారి పబ్బం గడుపు ఉంటున్నారని తెలిసింది. ఇక్కడికి చేరకముందు వారి వద్ద ఎలాంటి ఆస్తులు లేవనీ, అలాంటి వారు ప్రస్తుతం ఇతరుల అప్పులు సైతం తీర్చేసి వారి ఆస్తులు వారి పరం చేసుకుంటున్నారని తెలిసింది. డిన్నర్ల పేరుతో వీరు పెట్టే ఖర్చు కూడా ఓ మోస్తారు గానే ఉంటుందని తెలిసింది. ఇక్కడ మరో కోసమెరుపు ఏమిటంటే గతంలో అర్బన్ లో పని చేసిన సత్యనారాయణ (సత్తిపండు), దివంగత లక్ష్మీనారాయణ లాంటివారు అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికే ముందు అసలు కారకుడైనా ఈ ట్రావెలర్ తప్పించుకొని వారిని మాత్రమే ఇరికించేసాడని , ఇతని కారణంగా అయ్యో పాపం ఓ రైటర్ కూడా బలైపోయాడట. అక్రమ కాసుల కలెక్షన్ లో సిద్ధహస్తుడుగా ఉన్న ఈ ట్రావెలర్ చేసే పనులు ప్రస్తుతం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలోని ఎందరికో కొరకరాని కొయ్యగా మారాడని తెలుస్తుంది. ప్రస్తుతం ఆ శాఖలోని పలువురు ఉద్యోగులు ఇలాంటి వారి వల్ల సక్రమంగా విధులు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందని సమాచారం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్నతాధికారులైన ఆ ఇద్దరికీ నిజాయితీ అధికారులుగా నేటికీ గుర్తింపు ఉంది. ఏ సబ్ రిజిస్ట్రార్ పై ఫిర్యాదు అందిన తక్షణ చర్యలు తీసుకుంటూ శాఖ ప్రక్షాళనకు పాటుపడుతున్నారు. ఇలాంటి వారి పైన కూడా ప్రభుత్వ దర్యాప్తు, నిఘా సంస్థలతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి, డిఆర్ లు దృష్టి పెడితే ఎందరో నిజాయితీ సబ్ రిజిస్ట్రార్ల నెత్తిన పాలు పోసినట్లేనని కార్యాలయంలోని పరువురి అభిప్రాయం. పూర్తి వివరాలు మరో కథనంలో మీ మనం పాఠకుల ముందుకు.....

## రూ.7.20 కోట్లతో పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి పనులు



రూ.17.50 లక్షలతో మురుగునీటి కాలువ, సీసీ రోడ్డు నిర్మాణానికి, సాయినగర్లో రూ.22.50 లక్షలతో సీసీ రోడ్డు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చిత్రావతి రోడ్డులో రూ.4.25 కోట్లతో నిర్మించనున్న మున్సిపల్ కార్యాలయానికి భూమిపూజ నిర్వహించారు. అదే ప్రాంతంలో 4.20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న బహుళ క్రీడా ఇండోర్ స్టేడియం పనులకు కూడా భూమిపూజ చేశారు.ఎనుముల పల్లి ఎస్సీ కాలనీలో రూ.39.70 లక్షలతో, బ్రాహ్మణపల్లి ఎస్సీకాలనీలో రూ.20 లక్షలతో చేపట్టనున్న మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. బ్రాహ్మణపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.6.50 లక్షలతో నూతన బోరు, పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.1 కోటి వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.బడే నాయక్ తండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.6.50 లక్షలతో నూతన బోరు బావి తవ్వకానికి, మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.23.50 లక్షలతో నూతన బోరు బావుల తవ్వకానికి భూమిపూజ నిర్వహించారు.

పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు ...ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పుట్టపర్తి ప్రాంతంలో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఐదో తరం యుద్ధ విమానాల పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.పెడబల్లి పంచాయతీలో 20 ఎకరాల్లో జీన్స్ పరిశ్రమ ఏర్పాటు చేసి సుమారు నాలుగు వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అమడగూరులో రిలయన్స్





సంస్థ సహకారంతో సుమారు రూ.51 వేల కోట్ల పెట్టుబడితో భారీ సౌర విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా సుమారు 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.పరిశ్రమలతో పాటు మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, మురుగునీటి కాలువలు, ఆరోగ్యం, క్రీడా రంగాల్లో చేపడుతున్న పనులతో నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థులకు మద్దతుఇవ్వాలని ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రజలను కోరారు. అభివృద్ధి కార్యక్రమాల కొనసా గింపుపై ప్రజలు తమ నిర్ణయం తీసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివా సులు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## చెత్త రాజకీయాలు మానుకోండి...

ఖర్చు కంటే, ఐదేళ్ల వైకాపా పాలనలో రాయదుర్గం అభివృద్ధికి చేసిన ఖర్చు చాలా తక్కువని గణాంకాలతో వివరించారు. డంపింగ్ యార్డులో పేరుకు పోయిన చెత్తను శుద్ధీకరించేందుకు రూ.8.54 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలో రోజువారీగా ఉత్పత్తి అవు తున్న సుమారు 29 మెట్రిక్ టన్నుల చెత్త తర లింపు, మరుగుదొడ్ల వ్యర్థాలను శుద్ధీకరించేందుకు మరో రూ.4.47 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో రాయదుర్గం పట్టణంలో చెత్త తొలగింపునకు భవిష్యత్తులో వచ్చే చెత్తను శుభ్రపరచడానికి సుమారు రూ.13.03 కోట్లు ఖర్చు చేయగా, ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం రాయదుర్గం అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.10.27 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాయ దుర్గం పట్టణానికి రూ.31.31 కోట్లు మంజూరు కాగా, రూ.8.15 కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లిం చారనితెలిపారు. మరో రూ.10.27 కోట్లను రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధి దీపాలపై ఖర్చు చేశారని పేర్కొన్నారు. నాడు-నేడు కింద రూ.6.74 కోట్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు మరో రూ.2.40 కోట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. వాస్తవాలు, లెక్కలను వివరించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగాఉందని,బహిరంగచర్చకైనా లేదా ఇన్కెమెరా సమావేశంలో చర్చించడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. రాయదుర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ సొంతమని, ప్రజల దీవెనలతో, చంద్రబాబు ఆశీస్సులతోరాయదుర్గంపట్టణాన్ని ఇతర పట్టణాలకు ఏ విధంగానూ తీసిపోని విధంగా తీర్చి దిద్దుతున్నామనిపేర్కొన్నారు. రాయదుర్గం అభివృద్ధిని కోరుకునే పట్టణ ప్రజలు తమకు తోడుగా ఉండి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలసహకారంతోభవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించా లని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణఅధ్యక్షుడు బండికృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు, మాజీకౌన్సిలర్లుకడ్డీపుడి మహబూబ్ బాషా,బుదురు తిప్పేస్వామి, రావుత్ రాజశేజర్,భలే శంకర్,గుద్దిటి లోకేష్,మోపురి అశోక్,పోరాళ్ల ధనర్జున,బంగి శంకర్, ఆటో వెంకటేశులు పాల్గొన్నారు.



# ఊపిరే మన ఆయువు.. ఊపిరితిత్తులను కాపాడుకుందాం!

**▪ మూడు వారాలకు మించి దగ్గు ఉంటే నిర్లక్ష్యం వద్దు ▪ అంతర్జాతీయ ఊపిరిత్తుల దినోత్సవం ▪ కిమ్స్ సవీర డా. యశోవర్థన్ మాంగిశెట్టి**



**అనంతపురం, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** రోజుకు సగటున మనం సుమారు 20 వేల సార్లు శ్వాస తీసుకుంటాం. ప్రతి శ్వాస మనకు ఎంత ముఖ్యమో సాధారణంగా ఆలోచించం. కానీ తగ్గని దగ్గు, మెట్లు ఎక్కేటప్పుడు వచ్చే ఆయాసం, ఊపిరితిత్తుల స్కాన్‌లో కనిపించే చిన్నపాటి మార్పు.. మన శ్వాస గురించి ఆలోచించేలా చేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని చిన్న వయసు నుంచే కాపాడుకోవాలి. ప్రతి ఏడాది సెప్టెంబరు 25న ప్రపంచ ఊపిరితిత్తులదినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది 'జీవితాంతం ఊపిరితిత్తుల ఆరోగ్యం' అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మనంనివసించే వాతావరణం, పొందే వైద్య సేవలు, మన జీవనశైలి.. ఇవన్నీ ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ప్రభావితంచేస్తాయి. పుట్టకముందు నుంచే సంరక్షణ అవసరం : ఊపిరితిత్తుల ఆరోగ్యం బాల్యం లోనే కాదు.. పుట్టకముందే ప్రారంభమవు తుంది. చిన్నారులను పొగకు దూరంగాఉంచడం, ఇంట్లో వంట పొగకు ఎక్కువగా గురికాకుండా చూడటం, పొగతాగే వారి వద్ద పిల్లలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. వయసుకు తగిన టీకాలు వేయించడం కూడా కీలకం.పెద్దలు పొగతాగడం పూర్తిగా మానేయాలి : పొగతాగక పోయినా ఇతరులు వదిలే పొగను పీల్చడం వల్ల కూడా ఊపిరితిత్తులు దెబ్బతినే అవకాశం ఉంది. పొగాకు ఉత్పత్తులతో పాటు వేపింగ్ కూడా సురక్షితం కాదనిగుర్తుంచుకోవాలి. వాయు కాలుష్యం అధికంగా ఉన్న రోజుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే సరైన విధంగా అమర్చుకున్న మాస్క్ ధరించడం, వీలైనంత వరకు కాలుష్యానికి గురికాకుండా ఉండటం మంచిది. వ్యాయామాన్ని పూర్తిగా మానేయకుండా, కాలుష్యం ఎక్కువగా ఉన్న సమయంలో ఇంట్లోనే శారీరక వ్యాయామం చేయవచ్చు.వయసు పెరిగినా ఊపిరితిత్తులపై శ్రద్ధ : వయసు పెరిగేకొద్దీ శారీరక చురుకుదనం తగ్గకూడదు. వయసుకు తగిన వ్యాయామం కొనసాగించడం, వైద్యుల సూచన మేరకు ఫ్లూ, న్యూమోనియా వంటి వ్యాధులకు సంబంధించిన టీకాలు తీసుకోవడం ఉపయోగకరం. ముఖ్యంగా వృద్ధుల్లో తగ్గని దగ్గును వయసు కారణంగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలుంటే వెంటనే వైద్యులను కలవాలి : మూడు వారాలకు మించి దగ్గు కొనసాగితే, సాధారణ దగ్గు మందులతో సరిపెట్టుకోకుండా వైద్యులను సంప్రదించాలి. అలాగే కింది లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు, దగ్గుతో పాటు రక్తం పడటం, కారణం లేకుండా బరువు తగ్గడం, రోజురోజుకూ పెరుగుతున్న ఆయాసం, ఛాతిలో అసౌకర్యం లేదా నొప్పి సాధారణ పనులు చేసేటప్పుడే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను తొలిదశలో గుర్తించే అవకాశం ఉంటుంది. అధునికి చికిత్సలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. లో-డోస్ సిటి, ఏఐ, బ్రాంకోస్కోపీ, ఈబీయూఎస్ నావిగేషనల్, రోబోటిక్ విధానాలు, క్రయోబయాప్సీ, కిమ్స్ అనంతపురంలోని పల్మనాలజీ విభాగంలో అడ్వాన్స్‌డ్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సూట్ అందుబాటులోఉంది.అనంతపురం,రాయలసీమ ప్రాంతప్రజలకు క్లిష్టమైన శ్వాసనాళ చికిత్సలు, ఆధునిక ఊపిరితిత్తుల పరీక్షలు తమ ప్రాంతంలోనే అందుబాటులోకి వచ్చాయి. ఆస్తమా, సీఓపీడీ, క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్ నుంచి తీవ్రమైన శ్వాసనాళ సమస్యల వరకు వివిధ రకాల వ్యాధులకు ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామని కిమ్స్ సవీర డా. యశోవర్థన్ మాంగిశెట్టి తెలిపారు.

# జ్వరం చిన్నదే అనుకుంటే.. ప్రాణాలకే ముప్పు!

**▪ బాలిక ప్రాణాలను కాపాడిన సకాలంలో రక్త పరీక్షలు ▪ వైద్య సిబ్బంది అప్రమత్తత**



**రాయదుర్గం, సెప్టెంబరు 24 మనం న్యూస్:** జ్వరం వచ్చిందంటే సాధారణ జ్వరమేనని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని రాయదుర్గం మలేరియా ఉప విభాగ అధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. రాయదుర్గం పట్టణంలోని డ్రైవర్ల కాలనీలో గురువారం సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ బాలిక సంఘటనను ఆయన వివరించారు. సుమారు 15 రోజుల క్రితం ఎనిమిదేళ్ల బాలిక జ్వరంతో ఆవులదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా, బాలిక నీరసంగా ఉండటాన్ని గమనించిన వైద్యాధికారి వెంటనే రక్త పరీక్షలు చేయించారు. రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య 26 వేలకే పడిపోవడంతోపాటు రక్త సాంద్రత 54 శాతానికి పెరిగినట్లు గుర్తించారు. పరిస్థితి విషమించే అవకాశం ఉండటంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వైద్య సిబ్బంది తల్లిదండ్రులకు పరిస్థితి తీవ్రతను వివరించినప్పటికీ వారు తొలుత ఆసుపత్రికి వెళ్లేందుకు సంకోచించారు. అనంతరం రాయదుర్గం ప్రాంతీయ ఆసుపత్రిలో మరోసారి పరీక్ష చేయించగా ప్లేట్‌లెట్ల సంఖ్య 16 వేలకు పడిపోయినట్లు తేలింది. దీంతో కుటుంబ సభ్యులు రాత్రికి రాత్రే బళ్లారి ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరేసరికి ప్లేట్‌లెట్ల సంఖ్య 10 వేలకు పడిపోయినప్పటికీ, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందడంతో బాలిక ప్రాణాపాయం నుంచి బయటపడి రెండు రోజుల్లో కోలుకుంది.

జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు...జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని నాగేంద్రప్రసాద్ సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ రకాల రక్త పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యాధి తీవ్రతను బయటకు కనిపించే లక్షణాలను బట్టి అంచనా వేయకుండా వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. వైద్యులు ఉన్నత వైద్యశాలకు తరలించాలని సూచిస్తే ఆలస్యం చేయకుండా వెళ్లాలని కోరారు.వైద్యుల సూచన మేరకు తగినంత ద్రవ పదార్థాలు, ఉప్పు-చక్కెర ద్రావణం, కొబ్బరి నీరు, మంచినీరు తీసుకోవడం ఉపయోగకరమని తెలిపారు. అయితే తీవ్రమైన జ్వరాల్లో స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,వారానికిఒకరోజుపొడి దినంగా పాటించాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మలేరియా ఆరోగ్య సహాయకుడు సూర్యనారాయణ, ఆరోగ్య కార్యదర్శి సుజాత, ఆశా కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

# ఎలినినో ప్రభావంతో పంటల పరిస్థితిపై సమీక్ష

**▪ రైతులు పంటల సంరక్షణ చర్యలు చేపట్టాలి ▪ మండల వ్యవసాయ అధికారి జగదీష్‌బాబు**



**కణేకల్, సెప్టెంబరు 24 మనంన్యూస్ :** తీవ్ర ఎలినినో ప్రభావం నేపథ్యంలో పంటల పరిస్థితి, పశుగ్రాస లభ్యతపై గ్రామస్థాయిలో సమగ్ర వివరాలు సేకరించి అవసరమైన చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.డి. జగదీష్‌బాబు సూచించారు. గురువారం కణేకల్ మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ శాఖల క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయసింహారెడ్డి, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు డాక్టర్ లక్ష్మీ శైలజ, పశు వైద్యాధికారి డాక్టర్ మృదుల, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి షాషావలి, సహాయ కార్యక్రమాల అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల వారీగా పంటల పరిస్థితి, అందుబాటులో ఉన్న పశుగ్రాస నిల్వలు, ఇంకా అవసరమైన పశుగ్రాస వివరాలను క్షేత్రస్థాయి సిబ్బంది సేకరించాలని సూచించారు. రైతులకు మూడు, నాలుగు రకాల ప్రత్యామ్నాయ పంటలను అందుబాటులో ఉంచి సాగు చేసేలా ప్రోత్సహించా లన్నారు. ఉద్యానవన పంటల్లో అనుకూలమైన అంతర పంటల సాగుపై అవగాహన కల్పించాలని తెలిపారు.నీటి ఎద్దడిని తగ్గించేందుకు గడ్డి జొన్న విత్తనాలను విత్తన గుళికల రూపంలో సిద్ధం చేసి సాగుకు అనుకూలం కాని భూముల్లోనూ పశుగ్రాసం పెంచేలా రైతులను చైతన్యపరచాలన్నారు. బీడు, వాలుప్రాంతాల్లో అర్ధచంద్రాకారపు కట్టలు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు నేలకోతను నివారించే చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు అవసరమైన సూచనలు అందిస్తూ పశుగ్రాస కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు. రైతులందరూ పంటల సంరక్షణ చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.



# ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యత ప్రజాసేవే లక్ష్యంగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**– మధుగిరి శ్రీ రాఘవేంద్ర ఆయుర్వేదిక్ అస్పత్రి డాక్టర్ జయరాం**



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** ప్రజాఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతనని, ప్రజాసేవనే లక్ష్యంగా ఉచిత ఆరోగ్యం వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కర్నాటకలోని మధుగిరి శ్రీ రాఘవేంద్ర ఆయుర్వేదిక్ అస్పత్రి డాక్టర్ జయరాం తెలిపారు.మడకశిర పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం మధుగిరి డాక్టర్ జయరాం గారు శ్రీ రాఘవేంద్ర ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ సభ్యుడు డాక్టర్ డి. శ్రీనివాసమూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణలు హాజరై ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంవైద్యసేవలనుపరిశీలించారు.ఈ సందర్భంగావారు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న నిర్వాహకులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు,అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉల్లాస్, టీడీపీ పట్టణ కన్వీనర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్ టిడిపినాయకులు, మాజీకౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీషిర్డీసాయిబాబా దేవాలయం సేవాట్రస్ట్ నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.



# పిసి గిలో తీరిన తాగునీటి ఎద్దడి



**గుడిబండ సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** త్రాగునీటి ఎద్దడి నివారణలో భాగంగా గుడిబండ మండలం పిసిగిరి గ్రామంలో తాగునీటి కోసం బోరువావితవడంతో సమృద్ధిగా తాగునీరు దొరికింది. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అధికారుల కృషి తో నూతనంగా వేసిన బోరు బావిలో సమృద్ధిగా నీరు లభించాయి, నూతనంగా బోరు వేయించి గ్రామంలో త్రాగు నీటి దాహం తీర్చుటకు కృషి చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, సింగల్ విండో అధ్యక్షుడు మద్దన్నకుటప్ప, మండల తెదేపా కన్వీనర్ లక్ష్మి నరసప్ప లకు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ఏ.పీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలమేరకు కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి ప్రభుత్వం పాలి టెక్నిక్ కళాశాల నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ లీడ్స్‌స్వచ్ఛంద సంస్థ వారు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించారు. రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ రీడ్ సిబ్బంది వరలక్ష్మి కళాశాల ప్రిన్సిపల్ తిప్పేస్వామి మాట్లాడుతూ ఎయిడ్స్‌వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపించదు సుఖవ్యాధులుచికిత్స శారీంకంగా కలిసినప్పుడు కండోమ్ యొక్క ఉపయోగాలు ఎయిడ్స్ వ్యాధి ఇక్కడ వ్యాపించింది దాని నివారణకు సూచనలు విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.



## మడకశిరలో శ్రీ వినాయకుడికి ప్రత్యేక పూజలు

– వైసీపీ ఎస్ఇసి సభ్యుడు గోవర్ధన్ రెడ్డి, వైసీపీ శ్రేణులు



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో స్థానిక ఎస్సీ కాలనీ వాసులు కలసి శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజలో వైఎస్సీపీ ఎస్ఇఎస్ సభ్యుడు వైసి గోవర్ధన్ రెడ్డి వైసీపీ శ్రేణులు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మడకశిర పట్టణంలో ఎస్సీ కాలనీలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక సేవా సంఘం నిర్వాహకులు ఆహ్వానం మేరకు వారు ప్రత్యేక పూజా కార్యక్రమంలో హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.తమ ఆహ్వానం మన్నించి గణేష్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న గోవర్ధన్ రెడ్డితో పాటు వైసీపీ శ్రేణులకు నిర్వాహకులు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి,మండల కన్వీనర్ కల్లుమర్రి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు హరీష్, పంచాయతీ అధ్యక్షులడు మంజునాథ, పంచాయతీ రైతు విభాగం అధ్యక్షులు లక్ష్మీ నారాయణ గౌడ, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, వరసిద్ధి వినాయక సేవా సమితి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రజాసేవలో బైముతక శ్రీనివాసులు

- చురుకైన బిసి నేతగా గుర్తింపు
- ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం
- ఎంపిటిసి సభ్యునిగా నాడు సంచలన విజయం – టిడిపి సమిష్టి కృషికి అదే నిదర్శనం
- ముగిసిన పదవీకాలం
- ప్రజాసేవలో కొనసాగుతానని స్పష్టం



**బత్తలపల్లి , సెప్టెంబర్ 23 మనంన్యూస్ :** అందరికీ అందుబాటులో వుంటూ, నిరంతర ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారు బిసి నేత, యువ నాయకుడు బైముతక శ్రీనివాసులు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ఆయన తెలుగుదేశం పార్టీ యువ నాయకునిగా చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపిటిసి) సభ్యునిగా ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నారు. ప్రజాసేవలో మరింత ముందుకు కొనసాగుతానని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఐదేళ్ళ కాలం బాధ్యత తనకెంతో సంతృప్తినిచ్చిందని వెంకటాపురం గ్రామపంచాయతీ ఎంపిటిసి సభ్యునిగా కొనసాగిన బైముతక శ్రీనివాసులు పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రజలకు, ఓటర్లకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు. టిడిపి అభ్యర్థిగా అప్పట్లో ఆయన విజయం ఒక సంచలనంకలిగించింది.తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. ఉత్కంఠ భరితంగా 2021 సెప్టెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబుళదేవర చెరువు (ఓడిసి) మండలం నుంచి గెలుపొందిన ఏకైక టిడిపి ఎంపిటిసి సభ్యునిగా ప్రత్యేక రికార్డు సృష్టించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిల సహకారంతో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.అందరి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో కొనసాగుతానని స్పష్టం చేస్తున్నారు. పార్టీ ఆదేశిస్తే తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి తాను సిద్ధంగా వున్నానని వెల్లడిం చారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. మూడు పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా యువతలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించారు. టిడిపి అధినేత చంద్రబాబును గత పాలకులు అక్రమకేసులో అరెస్ట్ చేసినప్పుడు బైముతక శ్రీనివాసులు తనదైన శైలిలో నిరసన చేపట్టి అందరి దృష్టిని ఆకర్షించారు. స్వగ్రామం నుంచి తిరుమల వరకు పాదయాత్రను చేసి తన ప్రత్యేకతను చాటుకున్నారు. అప్పటి ప్రభుత్వం దారి పొడవునా ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూడా, ఆయన వెనకడుగు మాత్రం వేయలేదు. పార్టీ కోసం పనిచేయడానికి ఎంతవరకైనా పోరాడతారని మంచిపేరు తెచ్చుకున్నారు. యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుంటున్నారు. పార్టీకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే, అధిష్ఠానం పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలు తన పరిధిలో ఘనంగా నిర్వహిస్తున్న బైముతక శ్రీనివాసులు మంత్రి లోకేష్ ప్రశంసలను కూడా అందుకున్నారు.మండలస్థాయి, జిల్లా స్థాయి టిడిపి నాయకులతోనే కాకుండా, పార్టీ సమావేశాల్లో రాష్ట్రస్థాయి నాయకులను కూడా కలిసి తన ప్రత్యేకతను చాటుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సుదీర్ఘకాలం పాటు కృషిసాగిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిల నాయకత్వంలో క్రమ శిక్షణ గల టిడిపి కార్యకర్తగా కొనసాగుతున్నారు. ఓడిసిమండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ తోపాటు సమీప గ్రామాల్లో సైతం తనదైన శైలిలో సేవలందిస్తూ ముందుకు సాగుతున్నారు.

## బీజేపీ లీగల్ సెల్ అనంతపురం పట్టణ అధ్యక్షులుగా శివకుమార్ స్వామి



**అనంతపురం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా బీజేపీ లీగల్ సెల్ అధ్యక్షులు హంపాపురం ఆదినారాయణ తనను బీజేపీ లీగల్ సెల్ అనంతపురం పట్టణ అధ్యక్షులుగా నియమించారని అడ్వకేట్ శివకుమార్ స్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను గుర్తించి భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ అనంతపురం పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు మరియు నియామక పత్రం నాకు అందజేసిన సందర్భంగా అనంతపురం జిల్లా బీజేపీ లీగల్ సెల్ అధ్యక్షులు హంపాపురం ఆదినారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మహేశ్వరమ్మ గారి శివకుమార్ స్వామి పేర్కొన్నారు.

# సేవాభావంతోనే సమాజ అభ్యున్నతి



**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి సూచించారు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జస్వంత్ కుమార్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జస్వంత్ కుమార్ మాట్లాడుతూ 'నేను కాదు.. నువ్వు' అనే నినాద స్ఫూర్తితో విద్యార్థులు స్వార్థానికి అతీతంగా సమాజ సేవకు అంకితం కావాలన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ, సేవా దృక్పథం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావం, లక్ష్యాలు,విద్యార్థులపాత్రపైఅవగాహన కల్పించారు. అనంతరంవిద్యార్థులు సమాజ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కళాశాల అధ్యాపకులు,బోధనేతరసిబ్బంది, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేటి నుండి అక్టోబర్ 7వరకు జరిగే అంగన్వాడీ ఉత్సవాలను జయప్రదం చేయండి

– గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ రహమ్మతీయ



**అమరాపురం, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** ఇదే నేల 25నుండి అక్టోబర్ 07వరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంగన్వాడీ ఉత్సవాలను జయప్రదం చేయాల్సిందిగా ఐసీడిఎస్ గుడిబండ ప్రాజెక్టు సీడీపీఓ ఎస్.రహమ్మతీయ తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపరి పాలనలో భాగంగా ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అంగన్వాడీ ఉత్సవాలను ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఉత్సవాలను నిర్వహించాలని, కనీసం మూడు రోజులైనను తప్పకుండ ఉత్సవాలు నిర్వహించాలన్నారు.ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు.అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న సేవలు పట్ల ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్త, ఆయాలకు ప్రోత్సాహక బహుమతులను అందించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఈ ఉత్సవాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారం,ఆరోగ్య సేవలు గురించి లబ్ధిదారులతో వేదికపై మాట్లాడించాల్సిందిగా సీడీపీఓ రహమ్మతీయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సన్నక్క తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు వినాయక ఆలయానికి విరాళాల వెల్లువ



**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** పట్టణంలోని యాదవ వీధిలో ఉన్న శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయ నిర్మాణానికి పలువురుదాతలు విరాళాలు అందించి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారని ఆలయకమిటీ సభ్యులుతెలిపారు.జీవి. వెంకట రమణ, తులసి దంపతులు రూ.25,116, గుత్తి మురహరఆచారి,ఉమాదేవి దంపతులు రూ. 25,116, వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు రూ.40,516 చొప్పున విరాళాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు దాతలపేరిటప్రత్యేకపూజలు,అర్చనలు నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు ఆలయకమిటీసభ్యులుప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.

# కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



**ధర్మవరం, సెప్టెంబర్ 24, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుందరేశ్వర్‌రావు అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ ఏ. ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. సుందరేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా సేవలందించడం గొప్ప భాగ్యమన్నారు. సేవ అనేది ఎంతో పవిత్రమైనదని, "సొంత లాభం కొంత మానుకో – పొరుగు వారికి తోడ్పడవోయ్" అనే సేవా స్ఫూర్తిని విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో పనిచేసిన పలువురు ప్రముఖుల ఉదాహరణలను విద్యార్థు లకు వివరించారు.గత సంవత్సరం ఎన్ఐసీ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభిన ందించారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణను తన బాధ్యతగా భావించాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఎన్ఎస్–ఎస్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఏ. ఆదినారాయణ, డా. హరి ప్రసాద్, బి. ఆనంద్, ఏ.సౌజన్యలక్ష్మి,ఎస్. ఒబులపతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

▪ మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ▪ కలిసికట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలి





**రాయదుర్గం సెప్టెంబర్ 24 మనంన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సమన్వయకర్త, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి కల్యాణ మండపంలో గురువారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు పోటీచేసే ప్రతి స్థానంలో విజయభేరి మోగించాలన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం కోలుకుంటూ అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం లభిస్తోందన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో పాటు రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రం ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తూ, పట్టుదలతో అధిక నిధులు సాధిస్తున్నారని ఏరాసు ప్రతాపరెడ్డి కొనియాడారు. రెండేళ్లలో రాయదుర్గం పట్టణ అభివృద్ధి కోసం సుమారు రూ.250 కోట్ల నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని ప్రశంసించారు. చాలా నియోజకవర్గాల్లో నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు, మనస్పర్థలు ఉంటాయని, అయితే రాయదుర్గం నియోజకవర్గంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ పార్టీని ముందుకు నడిపించడం ఆనందంగాఉందన్నారు. ఇదేఐక్యతను కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన వైకాపాను ఘోరంగా ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన తండ్రి పేరును అడ్డుపెట్టుకుని ప్రజల సొమ్మును అక్రమంగా ఆర్జించారని విమర్శించారు. అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తిరిగి రాష్ట్ర పాలన వెళ్లకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం కష్టంగా మారిందని ఏరాసు ప్రతాపరెడ్డివ్యాఖ్యానించారు. పగ, ద్వేషం, ప్రతీకారం, అసూయతో నిత్యం రగిలిపోతూ రాష్ట్రంలో గొడవలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, శాంతి భద్రతలు మెరుగుపడటం, ప్రజలు ప్రశాంతంగా జీవించడం ఆయనకు ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు. ఇలాంటి విచిత్రమైన సంకుచిత వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి చేతుల్లోకి పాలన వెళితే... రాష్ట్రం మరింత వెనుక పడుతుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్తు లేకుండా చిత్తుచిత్తుగా ఓడించాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందగలిగే మంచి అభ్యర్థులను ఎంపిక చేసుకునే బాధ్యత గ్రామ, మండల స్థాయి నాయకులదేనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పరస్పర అవగాహన, అంగీకారం, సర్దుబాటుతో వ్యవహరించాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. మంచి అభ్యర్థులను ఎంపికచేసుకుని కూటమిపోటీ చేసే అన్ని స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, వైకాపా చేస్తున్న కుట్ర రాజకీయాలు, గత ప్రభుత్వ విధ్వంసకర పాలనను ప్రజలకుఅర్థమయ్యేలావివరించాలని సూచించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు. ప్రశాంతమైన రాయదుర్గాన్ని నిర్మించుకుంటూ ప్రజలకు భద్రత, సంక్షేమం, అభివృద్ధిని అందించగలుగుతున్నామని తెలిపారు. రాయదుర్గంలో ఓటు అడిగే హక్కు ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యర్థులు చేస్తున్న అసత్య ప్రచారాలను సమర్థంగా తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. వాస్తవాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలుగుదేశం పార్టీకి రాయదుర్గం నియోజకవర్గం కంచుకోటనిస్థానికసంస్థల ఎన్నికల్లోనూ మరోసారి రుజువు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కాలవ భరత్‌తో పాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడుబండి కృష్ణమూర్తి,మండలపార్టీ అధ్యక్షులు వన్నారెడ్డి, మోహన్ రెడ్డి,మల్లెన్న, కాలువ సన్నన్న, కురుబ హనుమంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్‌యు. హనుమంత రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌నాగల్లీరాజు,మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు,మాజీ కౌన్సిలర్లు కడ్డీపుడి మహబూబ్ బాషా,బుదురుతిప్పేస్వామి,బండి భారతి, ప్రశాంతి, పద్మజ, గాజుల వెంకటేష్, రావుత్ రాజశేకర్,భలే శంకర్,గుద్దిటి లోకేష్,మోపురి అశోక్,పోరాళ్ల ధనర్జున,బంగిశంకర్, ఆటో వెంకటేశులు, విజయ్ కుమార్,బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కోతకొచ్చిన అరటి.. కాటేసిన వాన...!

▪ రూ 5 లక్షల పెట్టుబడి.. రూ.3 లక్షల నష్టం.. ▪ కన్నీరుమున్నీరైన రైతు కుటుంబం..



**ధర్మవరం, సెప్టెంబరు 24, మనంన్యూస్ :** కంటికి రెప్పలా కాపాడుకున్న అరటి పంట.. కోతకు మరో రెండ్రోజులే ఉందనగా కురిసిన వర్షానికి నేలకొరిగింది. నెలల తరబడి చేసిన శ్రమ.. పెట్టిన పెట్టుబడి అంతా ఒక్కసారిగా నేల పాలవడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరైంది. మండలంలోని చిగిచెర్ల గ్రామానికి చెందిన రైతు తాడిమర్రి చెన్నారెడ్డి, లలితమ్మ దంపతులు మూడు ఎకరాల్లో సాగుచేసిన అరటి పంటకు వర్షం తీవ్ర నష్టం కలిగించింది.రైతు దంపతుల వివరాల మేరకు.. మూడు ఎకరాల్లో నాలుగు వేలకుపైగా అరటిచెట్లను సాగుచేశారు. పది నెలలుగా రేయింబవళ్లు శ్రమిస్తూ తెగుళ్లు సోకకుండా పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఇప్పటివరకు సుమారు రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టారు. పంట చేతికందే దశకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో అరటి గెలలను కోయాల్సి ఉండగా.. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్ద సంఖ్యలో చెట్లు నేలకొరిగాయి. సుమారు 1,500 అరటి చెట్లు నేలమట్టం కాగా.. దాదాపు 20 టన్నుల దిగుబడికి నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం సుమారు రూ.3 లక్షల మేర పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, నెలల తరబడి కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అతివృష్టి తమ ఆశలను నేలరాల్చిందని రైతు కుటుంబం కన్నీటిపర్యంతమైంది.



## మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం ఇవ్వండి

– టీడీపీకి వీర విధేయుడిగా పనిచేస్తున్న సీహెచ్ హుజూరుల్లా ఖాన్ బయోడేటా అందజేత




**పెనుకొండ సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం గత 26 ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ కష్టకాలంలోనూ వెన్నంటి నిలిచిన టీడీపీ సీనియర్ నాయకుడు, పెనుకొండకు చెందిన సీహెచ్ హుజూరుల్లా ఖాన్ పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పదవికి తన అభ్యర్థిత్వాన్ని కోరారు. గురువారం పెనుకొండ అన్న క్యాంటీన్‌లో మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సిక్స్‌మ్యాన్ కమిటీ సభ్యులను కలిసి తన బయోడేటాను అందజేశారు. ఈసందర్భంగా హుజూరుల్లా ఖాన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ కోసం పనిచేస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, టీడీపీని వీడకుండా పార్టీకి అండగా నిలిచానని తెలిపారు. గత 26 సంవత్సరాలుగా పార్టీ కోసం, ప్రజల కోసం తన శక్తిమేరకు పనిచేస్తున్నానని, తనకు అవకాశం లభించినా లభించకపోయినా ఊపిరి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ కోసంపనిచేస్తూనే ఉంటాననిపేర్కొన్నారు. పార్టీపట్లతన విధేయతను, సేవలను గుర్తించి పెనుకొండ మున్సిపల్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కోరారు

## పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సందర్శన




**ధర్మవరం సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏపీ మోడల్ స్కూల్, చెన్నేకొత్తపల్లి విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పారిశ్రామిక సందర్శనలో భాగంగా సందర్శించింది. ఈ విషయాన్ని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాలలోని వివిధ సాంకేతిక విభాగాలు, పరికరాలు, ప్రయోగశాలలను అధ్యాపకులు పరిచయం చేశారు. సాంకేతిక విద్యకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. విద్యార్థులు ఆయా విభాగాలను ఆసక్తిగా పరిశీలించి, తమ సందేహాలను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. పారిశ్రామిక సందర్శన ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన పెరగడంతో పాటు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై స్పష్టత ఏర్పడిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## విఆర్ఏ డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన నిరసనలను ఉధృతం చేస్తాం

మడకశిరలో 9వ రోజు విఆర్ఏలు అర్ధనగ్నతో నిరసన



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** విఆర్ఏల న్యాయ సమ్మతమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి పరిష్కరించక పోతే మాత్రం తాము చేపట్టిన సమ్మె, నిరసన, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని మడకశిర మండలం విఆర్ఏల సంఘం అధ్యక్షుడు బాలు, ఉపాధ్యాయక్షుడు మణురు తలారి శివలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కెల్ ఇవ్వాలని,అర్హులైన విఆర్ఏ లకు పదోన్నతులు కల్పించాలని,నామినిలుగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ విఆర్ఏలుగా నియమించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ ఏ సంఘం కార్యదర్సులు ప్రభాకర్, పరమేష్, కార్యవర్గ సభ్యులు, మండలంలోని విఆర్ఏలు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి

ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన సచివాలయ ఉద్యోగులు



**బత్తలపల్లి,సెప్టెంబర్ 24 మనంన్యూస్:** నిరంతరం ప్రజల వద్ద ఉండి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని కానీ మా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించలేదని సచివాలయ ఉద్యోగులు ఎంపీడీవో వద్ద మొరపెట్టుకున్నారు. బత్తలపల్లి మండలంలో పనిచేస్తున్న అన్ని శాఖల సచివాలయ శాఖ ఉద్యోగులందరూ కలిసి ఎంపీడీవో కిష్టప్పకు వినతి పత్రం అందించారు. మా సమస్యలు పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేస్తున్నామని వెంటనే మాకు అనుమతి ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా సమస్యలపరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని కానీ నేటి కూడా అవి అమలులోకి రాలేదన్నారు. మా డిమాండ్లు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖ సచివాలయ ఉద్యోగులందరము నిరసన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు కోరారు.రాజ్ కుమార్, గంగాధర,సూర్యకిరణ్, జగన్,దామోదర్,రాధమ్మ,శ్రీలత,దీప్తి,వెన్నెల, భాస్కర్, అరుణ, మురళి, అశోక్, ముసుగు అశోక్, చరిత తదితరులు ఉన్నారు.

## అక్టోబర్ 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఉదయమే నగదు తీసుకుని.. మధ్యాహ్నం నుంచి ఇంటింటికీ అందజేత



**కనేకల్ సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 1న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు కణేకల్ ఉప మండల అభివృద్ధి అధికారి షేక్ వలి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీకిసంబంధించి అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 1 ఉదయం బ్యాంకుల నుంచి పింఛన్ మొత్తాన్ని నగదు రూపంలో తీసుకుని, అదే రోజు మధ్యాహ్నం నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం, అంతరాయం లేకుండా చర్యలు చేపట్టా లని సిబ్బందికి సూచించినట్లు చెప్పారు.అవసరమైన నగదు ఉదయానికే అందుబాటులో ఉండేలా సంబంధిత బ్యాంకుల నిర్వాహకులకు ముందస్తు సమాచారం అందించి సమన్వయం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతిలబ్ధిదారుడికి పింఛన్సకాలంలో అందేలాఅధికారులు,సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని కణేకల్ ఉప మండల అభివృద్ధి అధికారి షేక్ వలి కోరారు.

## పీవీకేకేలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన

**అనంతపురం, సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నేడు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వెంకట ప్రతాప్ రెడ్డి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, వాటికి అవసరమైన అర్హతలు, నైపుణ్యాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానంపై విద్యార్థులకు అవగాహనకల్పించారు. ఉద్యోగ ప్రకటనలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తమఅర్హతలకు తగిన అవకాశాలనుగుర్తించడం, విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్ణయించుకొని ప్రణాళికాబద్ధంగా చదవడం వంటి అంశాల ప్రాధాన్యాన్ని వివరించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వి.కె. కిశోర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు సరైన దిశలో ముందుకు సాగడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేశ్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్నవారుముందుగానేసన్నద్ధతప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి డాక్టర్ కె. మనోహర్ రెడ్డి, శిక్షణ, ఉద్యోగ నియామకాలఅధికారివహీదా పాల్గొన్నారు.విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన పి. వెంకట ప్రతాప్ రెడ్డికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



# జై జై గణేశా బాయ్ బాయ్ గణేశా

- మడకశిరలో కన్నుల పండుగగా గణేష్ నిమజ్జన వేడుకలు
- భక్తిశ్రద్ధలతో సాగిన శోభాయాత్ర
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన మడకశిర



**మడకశిర, సెప్టెంబర్ 24,మనంన్యూస్:** మడకశిర పట్టణంలో గురువారం జై జై గణేశా బాయ్ బాయ్ గణేశా అంటూ భక్తుల నినాదాలతో డప్పుల దరువులతో యువత కేరింతలు భక్తుల నృత్యాలతో మడకశిర పట్టణం గణేశ్ నామస్మరణతో మార్మోగింది. గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గణనాథుడికి వీడ్కోలు పలికారు. అనంతరం అలంకరించిన వాహనాలపై వినాయక విగ్రహాలను ఉంచి శోభాయాత్రగా తరలించారు. శోభాయాత్రలో చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పుల మోతకు యువత చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణపతి బప్పా మోరియా.. జై జై గణేశా.. అంటూ భక్తులు చేసిన నినాదాలతో మడకశిర వీధులు మార్మోగాయి. పలుచోట్ల భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి, పూజలు నిర్వహించి తమభక్తిని చాటుకున్నారు.గణనాథుడి నిమజ్జనాన్ని పురస్కరించుకుని పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. కుటుంబ సమేతంగా ప్రజలు శోభాయాత్రను వీక్షించేందుకు తరలి వచ్చారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా సంబంధిత అధికారులు, పోలీసులు అవసరమైనఏర్పాట్లు చేశారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా భద్రతా చర్యలు చేపట్టారు.భక్తుల జైజై ధ్వానాలు, డప్పులదరువులు, యువత ఉత్సాహం, గణనాథుడి నిమజ్జన ఘట్టంతో మడకశిరలో గణేష్ ఉత్సవాలు భక్తి,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.



## పాత్రికేయుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ధర్మవరం సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** పుట్టపర్తిలో ఈ నెల 26న నిర్వహించనున్న ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ధర్మవరం డివిజన్ పాత్రికేయ మిత్రులందరికీ సద్వినియోగం చేసుకోవాలని ఏపీబీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళిగౌడ్, ఏపీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు భీమనేని వెంకటేశ్వర చౌదరి, ప్రధాన కార్యదర్శి గంటసాల నాగరాజు కోరారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ఎండ, వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహించే పాత్రికేయుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నెల 26వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పుట్టపర్తిలోని సాయి




ఆరామం ఫంక్షన్ హాల్లో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ,నెఫ్రాలజీ,గ్యాస్ట్రోఎంటరాలజీ, ఊపిరి తిత్తులు, మధుమేహం, ఎముకలు, వెన్నెముక, యూరాలజీ, గైనకాలజీ, కంటి, చెవి-ముక్కు-గొంతు, చర్మ, మానసిక ఆరోగ్య తదితర విభాగాల్లో నిపుణుల వైద్యసేవలుఅందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ నిపుణుల ఆధ్వర్యంలో నోటి, రొమ్ము, గర్భాశయముఖద్వారం,ప్రోస్టేట్ తదితర క్యాన్సర్లకు ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పాప్ స్మియర్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్రే, ఈసీజీ, ద్విమితీయ ఎకో, ప్రయోగశాల పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు తదితర సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వైదేహి హాస్పిటల్-బెంగళూరు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, ఎస్వీఐఎంఎస్-తిరుపతి, కిమ్స్ సవీరా-అనంతపురం వైద్య నిపుణుల బృందాలు శిబిరంలో సేవలు అందించనున్నట్లు తెలిపారు.

# హమరా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు నియోజకవర్గం బిఎస్పీ నాయకుల డిమాండ్

**గుంతకల్లు సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై గత కొంతకాలంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను "కల్పిత నాయకుడు" అని పేర్కొంటూ పుస్తకం రచించి దాన్ని రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న తెలంగాణకు చెందిన హమరా ప్రసాద్ పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుంతకల్లు నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాలు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ స్థానిక పోలీస్ స్టేషన్లలో హమరా ప్రసాద్ పై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గుంతకల్లు నియోజకవర్గం నాయకులు గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అనంతపురం పార్ల మెంట్ ఇంచార్జ్ గుంతకల్లు నియోజ కవర్గం ఇంచార్జ్ బైనేని శ్రీనివాసరాజు మాట్లా డుతూ "డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత. ఆయనపై ఇలాంటి కల్పిత, అనుచిత వ్యాఖ్యలు చేయడం,




పుస్తకాలు రచించడం కేవలం వ్యక్తిగత అవమానం మాత్రమే కాదు. ఇది రాజ్యాంగ విలువలపై, జాతీయతపై దాడి. ఇలాంటి చర్యలు నేరాలకు దారితీస్తాయి. దేశద్రోహ స్వభావం కలిగినవి కావున, ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోంది అన్నారు, అంబేద్కరిజం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్న బహుజన సమాజ్ పార్టీ ఇలాంటి దుష్ప్రచారాలను ఎప్పటికీ సహించదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేసులు నమోదు చేసి, హమరా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారిలో గుంతకల్లు నియోజకవర్గం కన్వీనర్ సయ్యద్ సాహుల్ హమీద్,నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు ఎం. జామిని, పట్టణ ఇంచార్జ్ లు ఎం.జె.విల్సన్ బాబు ,పోలా అల్లా బకాష్, పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షురాలు సాజిదా బేగం, ప్రధాన కార్యదర్శి సి.రాజేష్,పట్టణ కార్యదర్శి బి. దేవయ్య,పట్టణ కోశాధికారి వై. ఎర్రి స్వామి ఈసీ మెంబర్ షేక్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు

## హమారా ప్రసాద్ పై కేసు నమోదు చెయ్యాలి

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం



**శింగనమల సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పిత నాయకుడు అన్న పుస్తకాన్ని రచించి విడుదల చేయడానికి ప్రయత్నించిన హమారా ప్రసాద్ మీద దేశద్రోహారనేరం క్రింద కేసు నమోదు చేసి శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం డిమాండ్ చేశారు. సింగనమల నియోజకవర్గం నాయకులతో కలిసి ఆయన గురువారం సింగనమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పర్యటన

**ధర్మవరం, సెప్టెంబరు 25, మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే శ్రీ సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరం పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. ఉదయం 10 గంటలకు అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ వద్ద 72 నూతన 104 ఎంఎంయూ వాహనాలను ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు కళాజ్యోతి సర్కిల్ వద్ద గలబాలికల ఉన్నత పాఠశాలలోనిర్వహించనున్న జాతీయనులిపురుగుల నివారణదినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం4గంటలకు ఎల్.సి.కె.పురం వద్దనూతనంగా నిర్మించనున్న సద్భావనభవన్‌కు శంకుస్థాపన చేయనున్నారు.సాయంత్రం 5గంటలకుధర్మవరం ఎన్డీఏకార్యాలయంలో నిర్వహించనున్నముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులపంపిణీ కార్యక్రమంలోపాల్గొని లబ్ధిదారులకుచెక్కులను అందజేయనున్నారు. మంత్రిపర్యటనకు సంబంధించి ఆయా కార్యక్రమాలను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

## సేవా స్ఫూర్తి - నాయకత్వం ఎన్ఎస్ఎస్‌తో సాధ్యం




**హిందూపురం సెప్టెంబరు 24 (మనంన్యూస్):** "జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా హిందూపురం పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జియావుల్లా ఖాన్ మాట్లాడుతూ "విద్యార్థుల్లో సేవా స్ఫూర్తిని పెంపొందించి, సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సానుకూల దృక్పథం వంటి విలువలతో కూడిన విద్యను అందిస్తూ యువతను సమాజ సేవలో భాగస్వామ్యం చేసే విధానమే ఎన్ ఎస్ ఎస్ లక్ష్యమని" సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ ఎం. సౌరిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం యొక్క అవసరం, ఆవశ్యకతను వివరించారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని, యువత రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు ఏటిగడ్డ అశ్వత్థ నారాయణ, టి. హరీష్ మాట్లాడుతూ మై భారత్ -- వికసిత్ భారత్ కార్యక్రమాల ప్రాముఖ్యతను, దేశ నిర్మాణంలో యువత పాత్రను వివరించారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమలోని ప్రతిభను, నాయకత్వ లక్షణాలను వెలికితీసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివరామిరెడ్డి, తన్వీర్, సతీష్‌తో పాటు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




# గిరిజన సమస్యలపై గళమెత్తిన ఉమాశంకర్

- ఏకలవ్య భవన్, ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయాలి
- ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**గోరంట్ల సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించడంతో పాటువారి సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దేవరకొండ ఉమాశంకర్ (గోరంట్ల) కోరారు. గురువారం పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమక్షంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన గిరిజనుల సమస్యలను ప్రస్తావించారు.జిల్లాలో గిరిజనులు అనేక సంవత్సరాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉమా శంకర్ కోరారు. గిరిజనుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, అర్హులకు చట్టబద్ధమైన హక్కు పత్రాలు అందించాలని, గిరిజన భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపకార వేతనాలు, వసతి, ఇతర విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు గిరిజన గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపంచాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్టీ రిజర్వేషన్, రోస్టర్ విధానాన్ని నిబంధనల ప్రకారం పారదర్శకంగా అమలు చేయాలని, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలని తెలిపారు.గిరిజన గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ గృహాలు, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని




కోరారు. అర్హులైన గిరిజనులకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు సులభంగా అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కార్యాలయంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా 'ఏకలవ్య భవన్' ఏర్పాటు చేయాలని ఉమాశంకర్ కోరారు. గిరిజన సంఘాలు, విద్యార్థులు, ప్రజల సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవన్ ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో మహా వీరుడు ఏకలవ్యుని విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఏకలవ్య జయంతిని అధికారికంగా ప్రకటించి ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు.జిల్లాలో గిరిజనులు, దళితులపై జరిగే దాడులు, వివక్ష, అన్యాయం, హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిష్పక్షపాతంగా నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల రక్షణకు ఉన్న చట్టాలు, హక్కులు,అందుబాటులోఉన్న న్యాయ సహాయంపై జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.తాను ప్రస్తావించిన అంశాలను సానుకూలంగా పరిశీలించి, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ఏకలవ్య భవన్, ఏకలవ్య విగ్రహం ఏర్పాటు, ఏకలవ్య జయంతిని అధికారికంగా ప్రకటించే అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరారు. గిరిజనులు, దళితుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన జిల్లా కలెక్టర్, ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఉమాశంకర్ తెలిపారు. ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్‌కు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దేవరకొండ ఉమాశంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# నీటి పైపులైన్‌తో రాకపోకలకు అవస్థలు..!



**గోరంట్ల, సెప్టెంబర్ 24 మనంన్యూస్ :** ప్రజల దాహార్తి తీర్చేందుకు నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరమే అయినప్పటికీ, అందుకోసం వేసిన పైపులైన్ ప్రజల రాకపోకలకు ఆటంకంగా మారితే సమస్య పరిష్కారానికి మరో ఇబ్బంది జతకట్టినట్లవుతోంది. గోరంట్ల పట్టణంలో నూతనంగా మండల సముదాయం నుంచి ఎంఆర్‌సీ ఆవరణలోని నీటి ట్యాంకుకు ఏర్పాటు చేసిన పైపులైన్‌ను కొన్ని ప్రాంతాల్లో రోడ్డుపైనే వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పట్టణంలోని మార్కెట్ వీధిలో ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు( గ్రామీణ బ్యాంక్) సమీపంలోని యూటర్న్ ( మలుపు )వద్ద రోడ్డుపైనే పైపులైన్ ఉండటంతో ఇటువైపు నుంచి అటువైపు వెళ్లే ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బ్యాంకు సమీపంలో ఉండటంతో ప్రతిరోజూ అనేక మంది బ్యాంకు పనుల నిమిత్తం ఈ మార్గంలో రాకపోకలుసాగిస్తుంటారు. రోడ్డుపైఉన్న పైపులైన్‌ను దాటే సమయంలో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి జారిపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు,పాదచారులు కూడా పైపును దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య ఏర్పడి రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు, గుత్తేదారులు తగిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు రోడ్డుపై ఉన్న పైపును సిమెంట్ రోడ్డు తవ్వి వేయడమో, లేదా రాకపోకలకు ఇబ్బంది లేకుండా పైపుపైసిమెంట్‌వేసిప్రజలు,ద్విచక్ర వాహనదారులు సులభంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు,గుత్తేదారులు వెంటనేస్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



# ఉపాధ్యాయులపై వైసిపి నాయకులు దాడులు చేయడం దుర్మార్గం

రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శిమాసూలు చంద్రమోహన్

**శింగనమల సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** గురువులను దైవంగా కొలిచే సమాజం మనదని, అలాంటి ఉపాధ్యాయులపై వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడటం దుర్మార్గమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు,గురువులపై గొడవలకు దిగడం, దాడులు చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఉపాధ్యాయ పోస్టులు వచ్చాయని చెప్పుకోవడానికి శాప్ కార్యాలయానికి వెళ్లిన ఉపాధ్యాయులపై దాడి చేయడం బూతులు తిట్టడం వైసిపి నాయకులకు తగదన్నారు,వైసీపీ అధినేతజగన్‌ప్రోత్సాహంతోనే కొందరుకార్య కర్తలు ఉపాధ్యాయులపై దాడులకుపాల్పడుతు న్నారని ఆరోపించారు. ముందు మా నాయకుడు మంత్రి లోకేష్ విసిరిన సవాల్ ను స్వీకరించి జగన్ రెడ్డి 2025మెగాడీఎస్సీలో గ్రూప్-1పోస్టులపై చర్చకు రావాలనిసవాల్‌విసిరారు,ఉపాధ్యా యులపై దాడులకు తెగబడితే ప్రభుత్వం సహించబోదని స్పష్టం చేశారు. 2025మెగాడీఎస్సీలో టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లుకష్టపడి తమలక్ష్యాన్నిసాధించారన్నారు.కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్ అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు.ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనాఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347పోస్టులను భర్తీచేసిం దన్నారుఒక్క నోటిఫికేషన్ కూడానిర్వహించలేనిదద్దమ్మ పార్టీ వైసీపీపార్టీఅనిమాసూలు చంద్రమోహన్ అన్నారు



# నీట్ పీజీలో మలక ఈశ్వర్ రెడ్డికి జాతీయ స్థాయిలో 361వ ర్యాంక్

**– వేమారెడ్డిపల్లి యువ వైద్యుడి ప్రతిభకు అభినందనల వెల్లువ**



**ఓబులదేవరచెరువు సెప్టెంబర్ 24 మనం న్యూస్:** ఈ రోజు విడుదలైన నీట్ పీజీ (బీజులు ౹ా+) ఫలితాల్లో వేమారెడ్డిపల్లికి చెందిన డాక్టర్ మలక ఈశ్వర్ రెడ్డి అఖిల భారత స్థాయిలో 361వ ర్యాంక్ సాధించి సత్తా చాటారు. మలక చిదంబ రెడ్డి సునందమ్మ కుమారుడైన ఈశ్వర్ రెడ్డి ప్రతిష్ఠాత్మక వైద్య ప్రవేశ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పీజీ పోటీ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించడం ద్వారా డాక్టర్ ఈశ్వర్ రెడ్డి తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ ర్యాంక్‌తో ప్రముఖ వైద్య కళాశాలలో పీజీ జనరల్ మెడిసిన్ అభ్యసించే అవకాశం లభించనుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తన విజయానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, నిరంతర కృషి కారణమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి వైద్యుడిగా ఎదిగి, సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో 361వ ర్యాంక్ సాధించి వేమారెడ్డిపల్లి గ్రామానికి, తన కుటుంబానికి మంచి పేరు తీసుకువచ్చిన డాక్టర్ మలక ఈశ్వర్ రెడ్డిని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం

**మొక్కలు నాటిన తాసిల్దార్ సీఐ విద్యార్థులు ఉపాధ్యాయులు**



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనం న్యూస్.** 56వ జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ భాస్కర్ పట్టణ సీఐ హరినాథ్ హాజరై మొక్కలు నాటారు అనంతరం వారు మాట్లాడుతూ 1969 సెప్టెంబర్ 24న ప్రారంభమైన సేవ పథకం ఎంతోమంది విద్యార్థుల కు సామాజిక సేవ పట్ల ఆసక్తిను చేసింది యువతలోని శక్తిని ఉత్సాహాన్ని ముందుకు నడిపింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి ఓ కలిముల్లా అధ్యాపకులు వనిజ మాధవి లత రుక్మిణి వెంకటరాముడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాల లో అవకతవకలు

**– తక్కువ ఉత్తీర్ణత ఉన్నవారికి సీట్లు**
**– రాజకీయ ధన బలం ఉన్నవారికే ప్రాధాన్యత**
**– వచ్చే ఏడాది సమానంగా సీట్లు కేటాయించాలి**
**– ప్రస్తుతం ఖాళీగా ఉన్న సీట్లు ఎస్సీ విద్యార్థుల కు కేటాయించాలి**
**– ఏపీ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి హనుమంతరాయుడు**



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాల కళాశాలలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సీట్లు ఎస్సీ విద్యార్థి విద్యార్థినీలకు కేటాయించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధికార ప్రతినిధి హనుమంతరాయుడు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ముందుగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉత్తీర్ణత తక్కువ ఉన్న విద్యార్థులకు సీట్లు కేటాయించారు. స్వల్ప తేడాతో మార్పులు సాధించలేని విద్యార్థులకు కనీసం కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లో మౌలిక వస్తువులు పరిశుభ్రత పాటించాలి అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు తప్పనిసరి డి సి ఓ ఆర్డీవో లెటర్ ప్యాడ్ లతో వెళ్లిన సీట్లు లేవని చెప్పుతో కాలక్షేపం చేయించిన సందర్భాలు ఉన్నాయి వచ్చే ఏడాది సమానంగా ఖాళీగా ఉన్న సీట్లు కేటాయించాలి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని పేద విద్యార్థులను గుర్తించి సీట్లు కేటాయించాలని వారు అన్నారు.

## నేడు జాతీయ నులి పురుగుల దినోత్సవం

**.... డాక్టర్ శంకర్ నాయక్**

**శింగనమల సెప్టెంబర్ 24 మనం న్యూస్:** శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డా. శంకర్ నాయక్ సూచనల మేరకు రేపటి రోజు అనగా న మండలం లోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల పిల్లలకు ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాల జూనియర్ కళాశాల నందుగల మొత్తం 8063 మంది విద్యార్థిని విద్యారులకు ఆల్బెండజోల్ 400ఎమ్జి మాత్రల్ని మధ్యాహ్న భోజనం తర్వాత పంపిణీ చేయడము జరుగును. ఇందులో 1 నుండి 2 సం ల వయస్సుగలపిల్లలకు 200ఎమ్జి డోసు , 3 సం ల నుండి 19 సంల వయస్సు గల అందరికీ 400ఎమ్జి డోసు ఒక మాత్రను ఇవ్వడం జరుగును. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పాఠశాలలను సందర్శించి నులిపురుగుల నివారణ , ఆల్బెండజోల్ పంపిణీ ప్రాధాన్యత వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాల్ని తెలియ జేయడం జరుగును.



ఏ కారణం చేతనైనా రేపు ఆల్బెండజోల్ మాత్ర వేసుకోలేని వారికి అక్టోబర్ 5 వ తేదీన మాప్ అప్ డే రోజున అందజేయడం జరుగును. మండలంలోని 66 అంగన్ వాడీ కేంద్రాలు, 41 ప్రభుత్వ ప్రాథమిక, 8 ఉన్నత పాఠశాలలు, ౹+దీఎ పాఠశాల, జూనియర్ కళాశాల మరియు 8 ప్రయివేట్ పాఠశాల ల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగును.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** సమస్యలతో ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టు తిరగకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. గురువారం ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు . స్థానిక నాయకులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించారు. అంతే కాకుండా కామక్కపల్లి, దురదకుంట, మానిరేవు, కళ్యాణదుర్గం పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం చేసుకునేలా చూడాలని స్థానిక తహసీల్దార్ ను పిలిచి స్థలం ఉన్న చోట అర్హులైన లబ్ధిదారులకు స్థలం కేటాయించాలని, ప్రభుత్వ స్థలం లేని చోట ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భూమి తీసుకునేలా ప్రతిపాదనలు పంపాలని, ఆలస్యం చేయకుండా సిద్ధం చేయాలని, అలాగే రెవెన్యూ సమస్యలతో వచ్చే పేదలను ఇబ్బంది పెట్టకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఎంపీడీఓలకు ఫోన్ ద్వారా తెలుపగా, విద్యుత్ సమస్యలు తలెత్త కూడా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

## తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**-ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి**
**-ప్రతి ఫిర్యాదును తక్షణమే పరిష్కరించాలి**
**- ఎంపీడీవో కమల భాయ్**

**గోరంట్ల, సెప్టెంబర్ 24, మనం న్యూస్:** పెనుకొండ ఆర్డీఓ ఆదేశాల మేరకు మండలంలో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు గోరంట్ల ఎంపీడీఓ కమలాబాయి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని పంచాయతీ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే తాగునీటి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా నమోదైన తాగునీరు, పారిశుద్ధ్య అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండలంలోని బోర్లు, మోటార్లు, పైపులైన్లు, నీటి నిల్వ ట్యాంకుల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి లోపాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. గ్రామాల్లో కాలువల పూడికతీత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, చెత్త సేకరణ వంటి పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సోమవారం, శుక్రవారం తాగునీరు, పారిశుద్ధ్యంపై మండల స్థాయిలో సమీక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కమలాబాయి తెలిపారు. విధుల్లో అలసత్వం వహించినా, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేసినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**-19, 20వ విడతల సామాజిక తనిఖీ గ్రామసభ**



**ఓబుల దేవర చెరువు సెప్టెంబర్ 24 మనం న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఉపాధి హామీ)లో చేపట్టిన పనులు, వాటికి సంబంధించిన రికార్డులు, కూలీలకు అందిన వేతనాలు తదితర అంశాలపై 19వ, 20వ విడతల సామాజిక తనిఖీ గ్రామసభలను గురువారం ఓబులదేవరచెరువు, కొండకమర్ల గ్రామ సచివాలయాల్లో నిర్వహించారు. ఎంపీడీఓ శివరాం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం పరిశీలించి, గ్రామస్తుల సమక్షంలో వెల్లడించింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులతో పాటు, 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ పరిధిలోకి తీసుకున్నారు. ఆయా కాలాల్లో గ్రామ పరిధిలో చేపట్టిన పనుల ప్రగతి, కూలీల హాజరు, వేతనాల చెల్లింపులు, పనులకు సంబంధించిన రికార్డులు, మస్టర్ రోల్స్ తదితర అంశాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీకి సంబంధించిన వివరాలను డీఆర్పీ (డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్).. నరేష్ నాయక్...సురేందర్‌రెడ్డి గ్రామసభలో వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన పథకాల అమలులో ఎలాంటి అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నా గ్రామసభలో తెలియజేయవచ్చని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చూడటంతో పాటు, పనుల నిర్వహణలో నిబంధనలు పాటించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై కూడా గ్రామసభలో చర్చించారు. కార్యక్రమంలో ఏపీఓ కసాపురం మంజుల... జూఏ ఇంజనీరింగ్ శేక్షవలి. పంచాయతీ కార్యదర్శి సిబ్బంది,.. టెక్నికల్ అసిస్టెంట్ సాయినాథ్, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌తో పాటు... చంద్ర శేకర్.. ఫీల్డ్ అసిస్టెంట్.. గంగాధర్. మనోహర్.. రామాంజి శంకర్ నాయక్ గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకం అమలుపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పనుల వివరాలను ప్రజల ముందుంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో కరువు తాండవం..జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**-ప్రభుత్వ లెక్కలు తప్పు.. 65 లక్షలు కాదు.. 50 లక్షల ఎకరాల్లోనే సాగు**
**-కరువులో అమరావతికి వేల కోట్లు.. పశువులకు గడ్డి కూడా కరువే**
**-26న విజయవాడలో అఖిలపక్ష సమావేశం**
**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీ సత్యనారాయణమూర్తి**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** రాష్ట్రంలో కరువు తీవ్రరూపం దాల్చిందని, వెంటనే కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులను, పశుపోషకులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీ సత్యనారాయణమూర్తి అలియాస్ నాని డిమాండ్ చేశారు. గురువారం పుట్టపర్తి పట్టణంలోని సాయిఆరామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, గతంలో రాయలసీమ ప్రాంతానికే పరిమితమైన కరువు పరిస్థితులు ప్రస్తుతం కోస్తా, డెల్టా ప్రాంతాలకు కూడా విస్తరించాయని అన్నారు. అనేక ప్రాంతాల్లో పశువులకు మేత, గడ్డి కూడా దొరకని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు విస్తీర్ణంపై ప్రభుత్వ లెక్కలపై విమర్శలు రాష్ట్రంలో 65 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని ప్రభుత్వం చెబుతున్న లెక్కలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని నాని విమర్శించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సుమారు 50 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరుగుతోందని పేర్కొన్నారు. గత నాలుగు నెలల్లోనే 25 కిలోల బస్తా ధర రూ.400 నుంచి రూ.500కు పెరిగిందని, నిత్యావసర సరుకుల సరఫరాపై ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప ప్రజలకు వాస్తవంగా ఉపశమనం కలిగించే చర్యలు కనిపించడం లేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని నాని ఆరోపించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా సీపీఐ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.



# తిమ్మమ్మ మర్రిమాను వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవం

**– పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి**
**– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి,సెప్టెంబర్23 మనంన్యూస్:** గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైన ప్రపంచ ప్రఖ్యాత తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఈ నెల 27వ తేదీన ఉదయం 9 గంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని కదిరి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పర్యాటకాభిమానులు పార్టీలకు అతీతంగా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైన తిమ్మమ్మ మర్రిమాను కదిరి నియోజకవర్గానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకృతి అద్భుతం యొక్క విశిష్టతను దేశ, విదేశాలకు మరింతగా పరిచయం చేసేలా ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, గతంలో ఇచ్చిన మాట మేరకు తిమ్మమ్మ మర్రిమాను వద్ద బొటానికల్ గార్డెన్ నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను వద్ద పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి, తిమ్మమ్మ మర్రిమాను ప్రత్యేకతను ప్రపంచానికి మరింతగా పరిచయం చేయడంతో పాటు కదిరి నియోజకవర్గాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ , జిల్లా ఎస్పీ సత్యకుమార్ ఐపిఎస్ , ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథులు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను కదిరి నియోజకవర్గ ప్రజల గర్వకారణమని, ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కదిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు.

# రెవెన్యూ సమస్యలకు ఇక చెక్ ..భూ సమస్యలపై స్పెషల్ ఫోకస్

**– అధికారులతో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గంలో రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వస్తున్న రెవిన్యూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. పుట్టపర్తిలో నియోజకవర్గంలోని మండలాల తహసీల్దార్లతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న రెవిన్యూ సమస్యలు, భూ వివాదాలు, ఇంటి పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఒకే సమస్య పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని సూచించారు. అర్హత కలిగిన ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి సకాలంలో పరిష్కరించాలన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రెవిన్యూ తగాదాలు, భూ సమస్యలు పెండింగ్‌లో లేకుండా చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను మండలాల వారీగా గుర్తించాలని ఆదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు నిబంధనల మేరకు ఇంటి స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే రెవిన్యూ సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన పేదలకు ఇంటి పట్టాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రెవిన్యూ సమస్యలను మండలాల వారీగా సమీక్షించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, మారుతి ప్రసాద్, మనోజ్ కుమార్, బాలాంజనేయులు, నారాయణరెడ్డి తదితర రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ లకు చాలా దూరంగా ఉండాలి : ఎస్పై బాలముని

**గుంతకల్లు, సెప్టెంబర్ 25 మనం న్యూస్ :** విద్యార్థులు ఇంస్టాగ్రామ్ , ఫేస్బుక్ లకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రూరల్ ఎస్పై బాలముని పిలుపునిచ్చారు. గురువారం ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రూరల్ ఎస్పై బాలముని మాట్లాడుతూ విద్యార్థులు తమ క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అసాంఘిక కార్యకలాపాలైన డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చువారు కళలను నిజం చేయాలన్నారు. ఈ విద్యార్థి దశ లో చెడు మార్గాలు బారిన పడితే జీవితం సర్వనాశనం అయిపోతుందని విద్యార్థులకు హితవు పలికారు. ఇప్పటినుంచి గొప్ప గొప్ప లక్ష్యాలనుఏర్పరచుకుని లక్ష సాధనకు ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మయ్య. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాభావమే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి పునాది

**-ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలు**




**గోరంట్ల, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** స్థానిక ఏ.ఎన్.కె డిగ్రీ కళాశాల, ఎస్.ఏ.పి.ఎస్. జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ సేవా పథకం ఆవిర్భావం, లక్ష్యాలు, సేవా కార్యక్రమాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కళాశాలల కరస్పాండెంట్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే జాతీయ సేవా పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. జాతీయ సేవా పథకం 1969 సెప్టెంబర్ 24న ప్రారంభమైందని, మహాత్మా గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను సమాజ సేవలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, ఆరోగ్య అవగాహన, మొక్కల పెంపకం, అక్షరాస్యత తదితర సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చురుకుగా పాల్గొంటారని వివరించారు. ఎస్.ఏ.పి.ఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సూర్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సేవాభావం, అంకితభావం, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందించడం ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, మానవతా విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు జయప్రకాష్, రామాంజినేయులు, నరసింహప్ప, అధ్యాపకులు రఘునాథరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి చాలా వున్నతమైనది

**– జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం**
**-టి,వరలక్ష్మి కి సతి సమేతంగా సన్మానం**

**-కుందుర్పి మండల శాఖ -ఎపిటిఎఫ్ -257 ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**

కుందుర్పి సెప్టెంబర్ 24 మనంన్యూస్: సమాజంలో అన్ని వృత్తులలోకెల్ల ఉపాధ్యాయు వృత్తి చాలా కీలకమైనదని వున్న తమైనదని మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి తిప్పేస్వామి లు అన్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక యస్,సి, కాలనీలో ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న వరలక్ష్మి సతిసమేతంగా దుశాలువ కప్పి పూలమాలలు వేసి ఎపిటిఎఫ్ మండల శాఖ 257 ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం స్థానిక యస్,సి కాలనీలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ఆ పాఠశాల అభివృద్ధి కొరకు జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత టి,వరలక్షి తన సొంత నిధులతో కృషి చేశారున్నారు. ఆమె సేవలు మరువలేనివి అని కొనియాడారు.పాఠశాలలో ఎన్రోల్మెంట్ మరియు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి సేవలు అందించడం జరిగిందని తెలిపారు. అందుకు ఆమె ఎంతో సంతోషించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి తిప్పేస్వామి ,ఎపిటిఎఫ్ 257 అధ్యక్షులు ,జె,నిం గప్ప, డి,సీనియర్ నాయకులు, యం, ఈరప్ప, రామప్ప, మండల కార్యదర్శి, డి, మైలర్ , బాలరాష్ట్ర కార్యదర్శి, పాతి రెడ్డి , జిల్లా అధ్యక్షులు, నరేష్ కుమార్ , జిల్లా పూర్వపు అధ్యక్షులు, రాయల్ వెంకటేశులు, జో నాల్ కార్యదర్శులు ,రవి, రమేష్ , నాయకులు ,బాల రామ్మోహన్, నరసింహులు, యం,నాగరాజు, యం,యస్, మారుతీష్ లక్ష్మీదేవి, మంజులమ్మ ఎంవిఎఫ్ నాయకులు, ఎం, వి ,ఎఫ్ ,నాయకులు లక్ష్మణ్, మహేష్ చిరంజీవి ,యుటిప్ , నాయకులు, రాజన్న, మంజునాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు..



# 28న యస్.డి.జి.యస్. కళాశాలలో మెగా జాబ్ మేళా

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 24.)** యస్ డి జి యస్.కళాశాలలో ఫైన్ టూల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పాలసముద్రం నిహారిక హెచ్ఆర్ వారి ఆధ్వర్యంలో ఎస్ డి ఎస్ కళాశాలలో, కళాశాల సెక్రెటరీ/కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ అనుమతిమేరకు కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది. పదో తరగతి నుండి డిగ్రీ వరకు, బీటెక్ విద్యార్థిని విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు నని వారి అర్హతలు బట్టి ఉద్యోగ భద్రత కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పట్టణములో ఎస్ డి ఎస్ కళాశాలలో నిర్వహించడం నిరుద్యోగులకు ఒక వరం ప్రతి ఒక్కరూ పాల్గొని మీ ప్రతిభను , కనబరిచి ఉద్యోగాలు సంపాదించుకోండి. ఈ కార్యక్రమం 28వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోలయ్య మాట్లాడుతూ పని గంటలు 12 , నెల జీతం 22000, 25000 నిర్వహించడం జరిగింది అందరూ ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదుగుతారని వ్యక్తం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం..పరిహారం

**– ఎస్సీ, ఎస్టీలకు అండగా.. సత్వర న్యాయమే లక్ష్యం**
**– దాడులు జరిగితే కఠిన చర్యలు.. బాధితులకు పరిహారం త్వరితగతిన అందించాలి**
**–జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 24, మనం న్యూస్:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై ఎలాంటి దాడులు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. దాడులు జరిగిన సందర్భాల్లో బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి, బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాన్ని ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన అందించాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, మాన్యువల్ స్కావెంజర్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా







ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, వారికి అందుతున్న న్యాయపరమైన సహాయం, పరిహారం, సంబంధిత కేసుల పురోగతిపై సమీక్షించారు.
ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 8న రెవెన్యూ భవన్‌లో ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార దినం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. అలాగే ప్రతి నెల చివరి తేదీన రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖతో పాటు మండల స్థాయి అధికారుల సమన్వయంతో పౌర హక్కుల దినాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఆర్వో కొండయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఆర్డీఓలు, ఎస్‌డీపీఓలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీస్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు

**– మొత్తం రూ.1,30,72,622ల రాబడి**

**కదిరి, సెప్టెంబర్ 24మనంన్యూస్:** శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, కదిరి కి సంబందించిన హుండిల లెక్కింపు కార్యక్రమము గురువారము లెక్కింపు పూర్తి అయినందున నగదుగా రు.1,30,72,622/–లు మొత్తము 70 రోజులకు వచ్చినది. విదేశి కరెన్సీ వివరములు.. (1) యూఎస్ ఏ డాలర్స్ 48 డాలర్స్, (2) సింగపూర్ డాలర్స్ 10, (3) అంగోలా క్వాంజా :200, (4) నేపాల్ రూపీ : 5 , బంగారు 10 గ్రాములు, వెండి 225 గ్రాములు వచ్చింది. హుండీల లెక్కింపు కార్యక్రమము ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి అధ్వర్యములో లెక్కింపు చేపట్టడమైనది. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా ప్రసాద్, తనిఖీఅధికారి, దేవదాయశాఖ, హిందూపురము డివిజన్ వారు హాజరు అయినారు. హుండి లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, కెనరా బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ కాలనీలో డ్రైనేజీ కష్టాలు!

**–హెచ్చరికలు మాటల్లోనేనా..? ఆచరణలో ఎక్కడ..?**
**–గడ్డి పెరిగి.. మురుగునీరు నిలిచి.. దుర్వాసనతో ప్రజల అవస్థలు**

**గోరంట్ల, సెప్టెంబర్ 24, మనం న్యూస్:** తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులు ఒకవైపు చెబుతూనే ఉన్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయని రాజీవ్ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల హెచ్చరికలు మాటల్లో కాకుండా ఆచరణలో కనిపిస్తేనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని వారు అంటున్నారు. కాలనీలో డ్రైనేజీ కాలువలు సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి.
దీంతో పలుచోట్ల మురుగునీరు నిలిచిపోయి పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు, పెరిగిపోయిన గడ్డి కారణంగా పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. క్రమం తప్పకుండా డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ కొరవడిందని వారు ఆరోపిస్తున్నారు. మురుగునీరు నిలిచిపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. దుర్వాసన కారణంగా పరిసరాల్లో నివసించడం కూడా ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని అధికారులు తరచూ చెబుతున్నారని, కానీ ఆ మాటలు క్షేత్రస్థాయిలో అమలైతే తమ సమస్యలు ఎప్పుడో పరిష్కారమయ్యేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు రాజీవ్ కాలనీపై ప్రత్యేక దృష్టి సారించి డ్రైనేజీ కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు. మురుగునీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టి దుర్వాసన సమస్యకు పరిష్కారం చూపాలని, కనీసం ప్రజల ఇబ్బందులపై కనికరం చూపాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.



# క్రికెట్‌లో సత్తా చాటే యువ ప్రతిభకు ఇదే వేదిక

**–పుట్టపర్తిలో సెప్టెంబర్ 25న ఆర్డీటీ బాలుర క్రికెట్ ఎంపికలు**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న బాలుర క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్డీటీ గ్రామీణ క్రికెట్ ప్రతిభ ఎంపికలు పుట్టపర్తిలో సెప్టెంబర్ 25న ప్రారంభం కానున్నాయి. పుట్టపర్తి పట్టణంలోని రామ్––లక్ష్మణ్ క్రీడా మైదానంలో ఉదయం 9 గంటలకు ఎంపికలు నిర్వహించనున్నారు.బాలుర క్రికెట్ ఎంపికలను 15 ఏళ్లలోపు, 18 ఏళ్లలోపు రెండు విభాగాలుగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల్లో క్రికెట్‌పై ఆసక్తి ఉన్న బాలురు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర సంస్థల్లో క్రికెట్ ఆడుతున్న యువ క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా తెల్లటి క్రీడా దుస్తులు, క్రీడా పాదరక్షలు, క్రికెట్ దుస్తులు, సొంత క్రికెట్ కిట్‌తో హాజరుకావాలని సూచించారు. ముందస్తు నమోదు అవసరం లేకుండా ఎంపికలు జరిగే మైదానానికి నేరుగా వచ్చి పేర్లు నమోదు



చేసుకోవచ్చన్నారు. ఆర్డీటీ క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, ఎంపికల కమిటీ సభ్యులు ప్రవీణ్, సమన్వయకర్త, గ్రామీణ స్థాయి ఆర్డీటీ ప్రతినిధి ప్రదీప్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, షాకీర్ తదితరులు ఎంపికలను పర్యవేక్షించనున్నారు. క్రికెట్‌లో ఆసక్తి, ప్రతిభ ఉన్న బాలురంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# మున్సిపల్ కార్మికులకు దసరా కానుక!

**–––నూతన దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**
**–––మూడు నెలల పెండింగ్ వేతనాలు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కార్మికుల కృతజ్ఞతలు**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** దసరా పండుగను పురస్కరించుకుని పుట్టపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దసరా కానుకగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. పండుగ వేళ మున్సిపల్ కార్మికుల కుటుంబాల్లో సంతోషం నిండాలనే ఉద్దేశంతో దుస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.
మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కృషి చేశారు. పెండింగ్ వేతనాలు మంజూరు కావడంతో కార్మికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేతనాలు మంజూరు చేయించడంతో పాటు దసరా పండుగ సందర్భంగా నూతన దుస్తులు అందజేయడం పట్ల కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన మున్సిపల్ కార్మికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యం

**నార్పల: సెప్టెంబర్ 24 మనం న్యూస్** మండలం పరిధిలోని మద్దలపల్లి అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునాలిని ముఖ్యఅతిథిగా హాజరై చిన్నా రుల తల్లులకు, గర్భవతులకు పోషణ మహోత్సవాల కార్యక్రమం పై అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందుతామని తెలిపారు. అంగన్వాడి కేంద్రం మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు సుహాసిని, శైలజ, హెల్పర్ కిష్టమ్మ కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

